

# వార్

ఎమ్ ఆర్ ప్రసాద్

ఆవిడ చాలా కలుపుగోరు మనిషి.

ఇట్టే మాటలు కలిపెయ్య గలదు.

మధ్యాహ్నం రెండింటివేళ అణగిపోతున్న పెళ్లి హడావిడిని గుర్తుచేస్తూ, సుడిగాలిలా దూసుకు వచ్చింది విడిది ఇంట్లోకి.

"మరదిగారూ, ఇవాళ వెళ్లిపోతున్నాం. స్టేషన్ దాకా డ్రాప్‌చెయ్యాలి మీ కారులో" అంది.

మౌనంగా మాలతి వేపు చూసాను.

అచింతా తన ప్రయోజకత్వమేనన్నట్లు దరహాస చంద్రికలను విరజిమ్ముతుంది భార్యామణి! నిజానికి నాకు కాస్త చిరాకు వేసింది. క్రొత్తగా కారుకొన్న విషయం బంధువులందరిలోనూ చాటింపు వెయ్యాలన్న మాలతి ఉబలాటం నచ్చలేదు. అసలు పెళ్లికి కారులో ఎందుకు వెళ్లాలి, అంటే మాలతి మూతి మూడుచుట్లు త్రిప్పి, "అహాఁ మా తమ్ముడిని, పెళ్లి కూతుర్నీ అందులో కూర్చోబెట్టి ఏం ఊరేగించరు లెండి. దూరాభారం అని. కారుకొన్నది ఎందుకూ, మీరు ఆఫీసుకీ, క్లబ్‌కి వెళ్లటానికేనా?" అంటూ దెప్పి పొడిచింది.

"ఏమండోయ్ మరదిగారూ?" మరోమారు హెచ్చరించిందావిడ.

"అలాగేనండీ—తప్పకుండా" అన్నాను.

ఒక్క చిరునవ్వు విసరి మళ్లీ సుడిగాలిలా వెళ్లిపోయింది. ఆ సుడిగాలి వెంట రేగిన కాగితంముక్కలా "అక్కయ్యగారూ.... మరే....." అని దీర్ఘం తీస్తూ మాలతికూడ బయటికి ఉడాయించేసింది.

నవ్వుకుంటూ మంచం మీద వాలిపోయాను. ఆడవాళ్లెంత తొందరగా వరసలు కట్టెయ్యగలరు! మా ఆవిడ తమ్ముడి పెళ్లికి ఓరోజా ముందుగా ఈ ఊరికివచ్చాం. పురాతనపు కోటగోడలు. రహస్య ద్వారం, ఖిల్లా, కొండమీది నరసింహస్వామి దేవాలయం ఇత్యాదులు ఒక్కరోజేలోనే 'ఆవిడ' సహాయంతో దర్శించివేసింది మాలతి. అప్పటి నుండి ఈ వరుసలూ, అనుబంధాలూను. ఈ 'అక్కయ్య' గారి చలవేమిటోగాని, బాబిగాడు మటుకు నా భుజస్కంధాల పైనుంచి దిగటం లేదు. పెళ్లికొడుకు అక్క దర్జా వదలి మాలతి మాత్రం, విడిది ఇంట్లోని నన్నూ, బాబిగాడిని ఖాతరు చేయక ఆడపెళ్లివారిలో చేరిపోయింది. ప్రతిపనిలోనూ అక్కయ్య, మాలతులదే పైచేయి. పెళ్లి హడావిడిని మరింతచేసి వదిలారు. ఆఖరుకు పెళ్లి కొడుకు తాళి కడుతున్న సమయంలో పెళ్లికూతురు పూలజడని అక్కయ్యగారు అలవోకగా ఎత్తిపట్టుకుంటే, మాలతి కెమరా క్లిక్కు మనిపించింది. అటుతరువాత ఆ నవదంపతుల మోహానవున్న సంతృప్తికంటే మించిన తియ్యటి భావనల గొలికేస్తూ ఒకళ్లకేసి ఒకళ్లు చూసి నవ్వుకున్నారు.

మాలతి మోహంలో అప్పటికాంతి మా పెళ్లి జరిగిన క్రొత్తల్లోని రోజులని గుర్తు చేశాయి. తియ్యటి అనుభూతులను నెమరువేస్తూ నవారు మంచంపై సుఖంగా మేనువాల్చినన్ను ఆ అనుభతుల తాలూకు ఆకృతియైన బాబిగాడు ఒక్క ఊపు ఊపి వదిలాడు.

"నాన్నోయ్—కత్తులు" అంటూ.

"కత్తులేమిట్రా?" అన్నాను.

"మరేం సినిమాలో మనం చూడలా?— యుద్ధం చేసే కత్తులు నాన్నా—పెద్దవి! కర్రల్లోవున్నాయి.."

ఫారెస్టు రేంజర్‌గారి ఇంటిని మాకు విడిది ఇల్లుగా ఇవ్వటం ఎంత ప్రమోదమూ అర్థమైంది. నారాయణమూర్తిగారు చేతికర్రల్లోని కత్తులను ఉదయం పిల్లలముందు ప్రదర్శించిన వైనం ఇది. సామాన్లకొట్లో పడేశారు వాటిని తరువాత. వీళ్లకు అందుబాటులో లేకుండా వుంచాల్సింది.

"నేనూ, సూరి పెరట్లోకి వెళ్లి యుద్ధం చేశాం నాన్నా. 'కచ్' మని మునగచెట్లో దిగబడింది. ఆ ఖూపాలాయన వచ్చి లాగేసుకున్నాడు....."

మీసాలాయన అంటే నారాయణమూర్తిగారు. సూరి అంటే 'అక్కయ్య'గారి కుమారుడు.

"దెబ్బలేం తగల్లేదుకదా?" నిశితంగా పరికించాను బాబిని. ఆరేండ్ల వెధవని ఇంత గొప్పగా పెంచుకువస్తున్న మాలతికి మనసులోనే జోహారు లర్పిస్తూ.

"తల అడ్డంగా తిప్పాడు "ఉహూ..... సూరి బాగా యుద్ధం చేస్తాడునాన్నా. ఆ మీసాలాయన వచ్చి లాగేసుకోకపోతే సూరిని వోడగొట్టేద్దును. నాకలాంటి కత్తికొని యివ్వవూ?" అన్నాడు.

"కత్తులెందుకురా చిట్టితండ్రీ, పిస్టల్లేకొందూ గానీలే....." కన్నకొద్దీ నోరుజారాను.

ఇహ మొదలెట్టాడు మావాడు "పిస్టలంటే ఏమిటి? దీపావళి పిస్టలేనా?— చెక్కతుపాకీ వద్దు —కత్తులే—కావాలి" అంటూ.

వీడిగోలని నిభాయించుకోటం కష్టం. మాలతి వుంటే బాగుండేది. ఈవిడేమో అక్కయ్యగారివెంట పయనమైపోయె!— ఐస్ క్రీం ఆసజూపితే 'కత్తులు' మరచిపోతానని సులువైన పరిష్కారాన్ని బాబిగాడే బోధించాడు. విడిదింట్లో కూర్చుని ఐస్ క్రీం ఎవరికి అర్డరిచ్చేది? డ్రైవర్ వీరాస్వామిని తోడుయిచ్చి హోటలుకు పంపాను.

అరగంట తరువాత తిరిగివచ్చిన వీరాస్వామి మాలతి కోసం విడిదిల్లు గాలించేస్తూ "అమ్మగారూ..... అమ్మగారూ"అంటూ పొలికేకలు పెడుతున్నాడు. ఆ కేకలు ఆడపెళ్లివారి ఇంటిదాకా వినబడ్డయా అన్నట్లు తిరిగి వచ్చింది మాలతి.

వీరాస్వామికేసి భ్రూకుటి ముడివేసి చూసింది.

"ఇయేళ రోడ్లో కారు ఎల్లలేదండీ"అన్నాడు వీరాస్వామి.

"ఎందుకూ?" అంది మాలతి.

"పోస్టాఫీసుకాడ యాపమాను రోడ్డుకడ్డంగా పడివుందండీ. దాన్ని తీటానికి రాత్రిగ్గానీ కాదట. ఉన్నది ఒకటే రోడ్డు. మరోరాస్తాలేదండి అమ్మగారూ" అన్నాడు.

"అవుతే ఇవాళ మీ అక్కయ్యగారు వెళ్లలేదన్న మాట" అన్నాను.

నేనూహించినట్లు ఆవిషయం మాలతిని బాధించలేదు. పైపెచ్చు "పోనిద్దురూ ఇవాల్టికి ఆవిడ ఇక్కడే వుండి పోతుంది. రేపు వెడతారు—చక్కటి కాలక్షేపం" అంటూ మురిసి పోయింది. అటు తరువాత పనికట్టుక బయలుదేరింది అక్కయ్యగారికీ వార్త చేరవెయ్యటానికి. అలా వెళ్లినామె రాత్రి భోజనాల తరువాతగాని తిరిగి కనబడలేదు.

"డాబామీద ఎడమవేపు భాగం ఖాళీచేసివుంచండి" అంటూ ఆర్డరొకటి విసిరేసింది.

"ఎందుకూ?" అన్నాను.

"రాత్రికి అక్కయ్యగారు వాళ్లు పడుకోటానికి ఇక్కడికే వస్తున్నారు"

నాకు నచ్చలేదా విషయం.

"అక్కడేమైంది? నువ్వు కావాలంటే అక్కడికే వెళ్లి పడుకోరాదూ? మీ ఆడమళయాళమంతా ఇక్కడ చేరారంటే మేం నిభాయించుకోలేం" అన్నాను.

"ఫరవాలేదులెండి. అందరూ ఎవరున్నారు? అక్కయ్య, శ్యామల, నారాయణ మూర్తిగారి చిన్న చెల్లెలూనూ. అక్కడ అసలే హడావిడిగా వుంది. అందులోనూ కార్యం అదీ తలపెట్టుకున్నారా— పడుకోటానికి స్థలం వున్నా గోలఎక్కువ. ఇవాల్టి కెలాగోలాగు సర్దుకోండి. నారాయణమూర్తిగారి చెవిలో కూడ ఓముక్క వెయ్యండి......" అంటూ మాయమైంది.

ఆడవాళ్లతో నెగ్గుక రావటం కష్టం. రాత్రి డాబాపై కుడివైపున పెద్ద జంపఖానాని పరచి రెండు తలగడలు విసరి వేశారు మాకు, ఎడమవేపు నాలుగు పక్కలు వేసుకుని, వాటిపై మల్లెపువ్వులాంటి తెల్లటి దుప్పట్లు పరచుకుని తాంబూలం సేవిస్తూ కబుర్లు మొదలెట్టారు. పెళ్లిలో ఆడబడుచు కట్టిన కంజీవరం చీర బార్డర్ మొదలు రాజకీయాలదాకా, ఏక ధాటిగా ఊకదంపుడు మొదలైంది.

సూరి, బాబి అప్పుడే నిద్దర్లో పడ్డారు. నిద్రలో సైతం చిలిపిగ నవ్వుకుంటున్నాడు బాబి. నారాయణమూర్తిగారు పిట్టగోడకు చేరగిలబడి చుట్ట ముట్టించారు.

రాత్రి పదకొండు గంటలవుతూంది. తెల్లని వెన్నెల. డాబాకు అంటుకవున్న వేపచెట్టు పిల్లగాలులకు తల ఊపుతూంది. గాలి ధాటిఎక్కువైనపుడల్లా తెల్లని వేపపూత జంపఖానాపై రాలుతూంది. దిండుపై తలవాల్చి, వెల్లికిలా పడుకుని మబ్బుల చాటున దోబూచులాడుతున్న చందమామను చూస్తూండి పోయాను నేను.

అక్కయ్యగారి మృదుమధుర కంఠం లీలగా కర్ణాలకు సోకుతూంది. మాలతి, ఆవిడ ప్రతి మాటకు అల్లనల్లన నవ్వుతూంది.

చుట్ట కాలుస్తున్న నారాయణమూర్తిగారు చుట్ట విసరేశారు. హటాత్తుగా వాళ్లవేపు తిరిగి అక్కయ్య గారిని ఉద్దేశిస్తూ "మీ సూరి, వీళ్ల బాబీ ఇవాళ కత్తియుద్ధం చేశారండోయ్" అన్నారు.

ఆడవాళ్ల దృష్టి అంతా ఇటు తిరిగింది. కబుర్లన్నీ సూరి, బాబీల కత్తియుద్ధం మీదికి మళ్లింప బడ్డాయి. వివరాలు చెప్పమని నారాయణ మూర్తిగారికి ఆదేశం అందింది. బాబి నాకు చెప్పిన విషయానికి ఆయన వాక్చమత్కృతి కలిపి హాస్యంగా సవివరంగా ఇతివృత్తాన్ని అందించారు నారాయణమూర్తి.

అక్కయ్యగారు ఘల్లున నవ్వేశారు. "కుర్రాళ్లలో వున్న గొప్పతనం అదేనండోయ్. జీవితాన్ని అనుభవించటం వాళ్లకు బాగా తెలుసు. పెద్దయ్యాక మనం ఇలా 'సినికల్'గా తయారవుతాం. ఆ ఉత్సాహం, ఊపు, ఆనందం కోరుకున్నా రావు. ఒహవేళ వచ్చినా, సంఘటనలోని మధురిమ గోచరించదు మనకు. అంతా పేలవంగా, రసహీనంగా కనబడుతుంది" అందామె.

మాఆవిడ వెంటనే వత్తాసు పాడేసింది "అవునండోయ్ అక్కయ్యగారూ—చిన్నతనం ఎంత బాగుంటుంది! పెద్దయ్యేకొద్దీ ఎంచేతో హుషారు చచ్చిపోతూంది. పెళ్లయ్యాక మరీ డల్‌గావుందనుకోండి" —నామీదో విసురు! నవ్వుకున్నాను.

అక్కయ్యగారు మందస్మితం చేశారు. "మీరలా అనరాదు. హుషారు వేరు—ఉత్సాహం వేరు. హుషారుగా లేకుంటే ఆ తప్పు మనదే. ఉత్సాహమన్నది మటుకు మనస్సుకు సంబంధించినది. కుర్రవాళ్లు నిష్కల్మష హృదయులు కాబట్టి వాళ్లెపుడూ ఉత్సాహంగా వుంటారు" అంది.

మాలతి మాట్లాడలేదు.

ఆవిడే అంది మళ్లీ "ఒక రకంగా ఆలోచిస్తే చిన్నతనం అన్నది మానవ జీవితానికోవరం. కొందరి పట్ల అది శాపంగా కూడా పరిగణిస్తుంది ఒక్కోసారి. పసిహృదయాలపై పడ్డ అనుభూతుల తాలూకు ముద్రలు ఎన్నటికీ చెరగిపోవు. వాటికనుబంధంగా సుఖదుఃఖాలు మటుకు జీవితమంతా వెంటాడుతూనే వుంటాయి"అని.

"మీరంటున్నది నాకు అర్థం కావటం లేదు" అంది మాలతి.

చిన్నగా నవ్వింది ఆవిడ "వివరంగా చెప్పమంటారా? కథ అనుకోరుకదా?"

"లేదు—లేదు. చెప్పండి" అంది మాలతి.

నారాయణ మూర్తిగారు మళ్లీ చుట్ట ముట్టించారు. బాబి ఇటు పొరలి పడుకున్నాడు. పన్నని గాలికి మరింత వేపపూత రాలిపడింది. మబ్బుల చాటునుండి వెలికి వచ్చాడు చంద్రుడు. తెల్లని వెన్నెల్లో అక్కయ్యగారు దేవకన్యలా గోచరించారు నాకు.

*   *   *

జీవితాలకు, నవలలకు ఒక మహత్తరమైన భేదం వుంది. మొదలు, తుది వుంటుంది నవలకు. పుట్టుక, చావు తీస్తే జీవితాలు ఎప్పుడు ఎక్కడ మొదలెడతాయో, ఏ రకంగా ముగుస్తాయో తెలీదు. అసలు మొదలు, ముగింపు వుండవు ఒక్కోసారి. కేవలం ఘటనాత్మకంగా మిగిలిపోతుంది. సంబంధం లేని సన్నివేశాల సినిమారీలులా గోచరిస్తుంది మరోసారి. అవుతే వీటివల్ల కలిగే అనుభూతులు మటుకు చిత్రమైనవి.

అందుకే నాకు రామంతో ఎప్పుడు పరిచయం అయిందో గుర్తులేదు. కానీ, పరిచయం ప్రగాఢమైన స్నేహంగా పరిఢవిల్లటం మటుకు గుర్తుంది. నాకప్పుడు తొమ్మిదేళ్లు వుంటాయేమో. రామం నాకంటే రెండేళ్లు చిన్నవాడు. మా ఎదురింటి వారి అబ్బాయి అతను.

నాకు అన్నదమ్ములు లేరు. తోటి స్నేహితురాళ్ల ఇళ్లలో వారి తమ్ముళ్లను చూస్తూంటే అర్థంకాని వెలితి వేసేది. ఆ చిన్న అబ్బాయిల నవ్వులు, చిలిపి చూపులు, తగవులు, ముద్దు మాటలు నన్నెంతో కలవర పెట్టి నాకూ వో తమ్ముడుంటే బాగుండునన్న భావనని మరింత అధికం చేశాయి. ఆ తమ్ముడు నాకు రామంలో కనుపించాడు. నేనూ చిన్నదాన్నే. స్వార్థ రహితమైన మా స్నేహలత చిగురులు తొడిగి పుష్పించటానికి అట్టేకాలం పట్టలేదు. రామం చాలా తమాషా అయిన కుర్రవాడు. వయసుకి మించిన తెలివి తేటలుండేవి. "మా అబ్బాయి పెద్దవుతే కలెక్టరవుతాడు" అంటూ వాళ్ల అమ్మ పొంగిపోయేది. ఒక్కడే అయిన వంశాకురాన్ని చూసి మురిసిపోయేవారు వాళ్ల నాన్నగారు.

నేను వీధి చివర ఎలిమెంటరీ స్కూల్లో అయిదో తరగతి చదువుతుండేదాన్ని. రామం మూడో తరగతి. ఇద్దరం కలిసి బడికి వెళ్లేవాళ్లం. రామానికి మూడు చక్రాల సైకిలొకటి వుండేది. నేను వెనక వేపు నుంచుంటే చకచకా తొక్కుక పోయేవాడు బడికి.

అన్నం, నిద్ర తప్పితే అన్నీ రామం ఇంట్లోనే జరిగి పోయేవి నాకు. వాళ్ల అమ్మ నాన్నగారికి సైతం ఎనలేని ప్రేమ ఏర్పడ్డది నాపై. రామానికి ఆట వస్తువులు తెచ్చినపుడు, బట్టలు కుట్టించినపుడు నాకు కూడా ఏవో తెచ్చి పెట్టేవారు. అంతలేసి అనుబంధాలు ఏర్పడటానికి కారణం కూడ అవగాహన కాని వయసది.

లక్కపిడత ఆటలు, బొమ్మల పెళ్లిళ్లు అంటే సరిపోయేది కాదు రామానికి. "ఛీ! ఆడపిల్లల ఆటలు" అనేవాడు ఏడేళ్ల మగధీరుడు. నేను ఉడుక్కుని ఇంటికి వెళ్లిపోతే బాధనొందేవాడు. వాళ్ల అమ్మగారు వచ్చి బతిమాలి తీసుకవెళ్లేది నన్ను.

"తమ్ముడు కదమ్మా— ఏదో అన్నాడే అనుకో. అలా కోపగించుకుంటే ఎలా?" అనేది అత్తయ్య. తరువాత ఇద్దర్నీ బంక్తిలో కూర్చోబెట్టి పెరుగన్నం ముద్దలు చేసి పెట్టేది ఆవిడ. అందులో నంజుకోటానికి వేసిన చింతకాయ పచ్చడి అంత హాయిగా వుండేవి రామం చూపులు.

"నా పెద్దకూతురై పోయిందండోయ్— మా ఇంట్లో వుంచేసుకోమా?" అని అత్తయ్య అంటే అమ్మ నవ్వేసి "ఇప్పుడు మటుకు క్షణం మా ఇంట్లో వుంటేగా?" అనేది. నా పుట్టిన రోజు పండుగ కూడ ఒకటి వాళ్ల ఇంట్లోనే జరిగి పోయింది.

రామంలో చక్కని నిర్మాణాత్మకమైన కళ వుండేది. అది గుర్తించిన వాళ్ల నాన్నగారు అందుకు

# చార

తగిన పరికరాలని సమకూర్చేవారు. రంగు రంగుల మైనంతో గజా పలకపై రకరకాల బొమ్మలు చిత్రించేవాడు రామం. చాల రోజుల దాక రామం చిత్రించిన బాతు బొమ్మ ఒకటి నా దగ్గిర వుండేది.

ఒకసారి పెరట్లో క్రికెట్ ఆడుతున్నాం. రామం విసిరిన బంతి నుదురుకు వచ్చి తగిలింది. కళ్లు తిరిగి పడిపోయాను. తరువాత వారం రోజులు ఏకధాటిగా జ్వరం! ఆ వారం రోజులూ రామం బడి మానేశాడు. నా మంచం దగ్గిరే కూర్చుని వుండేవాడు. అతని కళ్లలో కాంతి మాయమైంది. పది రోజులు ఉపవాసాలు చేసిన వాడిలా మొహం పాలిపోయి వుంది.

"నా మీద కోపం వచ్చిందా?" అనేవాడు పశ్చాత్తాప కంఠంతో.

లేదని అతన్ని నమ్మించటానికి ఎన్ని ప్రయత్నాలు చేశానో చెప్పలేను. మా అమ్మకూడ రామాని నాపైగల ప్రేమకి ఆశ్చర్యపోయేది. అత్తయ్య సైతం రామంతోపాటే నాకు పరిచర్యలు చేయటంతో జ్వరం ఎలా వచ్చిందో అలాగే పోయింది. ఆ తరువాతరోజు రామంవాళ్ల పెరట్లో సగం విరిగి పోయిన క్రికెట్ బ్యాట్‌ని చూశాను. బంతి పొట్ట చీలిపోగా అందులోని దారం బయటికి తొంగి చూస్తోంది. అప్పటి నుండి క్రికెట్ జోలికి పోలేదు రామం. ఈ సంఘటనతో రామంపై ప్రేమే కాకుండా, గౌరవ భావం అంకురించింది నాలో.

జీవన స్రవంతి సాగే పథం విచిత్రమైనది. మంచి, చెడు మలుపుల్లో సుఖదుఃఖాల ఎత్తుపల్లాల్లో లయలు వేస్తూ ముందు కురుకుతుంది. పచ్చిక బయళ్లలో హొయలు సల్పుతూ గలగలా పారుతుంది. మరు భూముల్లో చొచ్చుక పోతుంది మరో సారి. సరిగ్గా అలాగే జరిగింది రామం జీవితంలో. ఏడేళ్ల అబ్బాయికి టి. బి. రావటం ఇవాల్టికి సైతం విచిత్రంగా తోస్తుంది నాకు. అప్పట్లో నా కా జబ్బు పేరూ తెలీదు. అంటువ్యాధి అని రామం ఇంటికి నేను వెళ్లకుండా నాన్నగారు కట్టడి చేయటం మటుకు గుర్తుంది.

బొంగరంలా గిరగిరా తిరుగుతూ, నన్ను తన చుట్టూ త్రిప్పుకునే రామం నీరశించి పోయాడు. మునిసిపల్ పార్కులోని గులాబీలను నా కోసం చేజిక్కించుకుని, వెంటాడుతున్న తోటమాలిని నిముషంలో దాటుక వచ్చినప్పటిలాగ, అతని ఎడద ఆయాసంతో ఊగిసలాడేది. చిలిపిగంతులు ఆగి పోయాయి. మంచం— తప్పితే వసారాల్లో వేసిన పడక కుర్చీలో కూర్చుని వుండేవాడు.

ఆ ఊళ్లో, పెద్ద ఆస్పత్రులు లేవనుకుంటాను. లేక జబ్బు ప్రాథమిక దశలోనే వుందేమో—మొత్తానికి రామాన్ని ఏ ఆస్పత్రిలోనూ చేర్పించలేదు అతని తలిదండ్రులు. రోజూ డాక్టరు మటుకు ఉదయం ఎనిమిదింటికి వచ్చి ఇంజెక్షన్ యిచ్చి వెడుతూండేవాడు. సిరెంజలోని మందును చూడటానికి డాక్టర్ వెలుగులో చేతిని పైకిఎత్తితే సూదిమొన తళతళలాడుతున్న కత్తిని గుర్తు చేసేది. ఏమాత్రం కండలేని రామం చేతులు, తొడలు నిర్దాక్షిణ్యంగా ఆ సూదిపోట్లకు గురి అవుతూంటే అతని కళ్లలో తిరిగిన నీరు విలవిల్లాడించేది నన్ను. రాను రాను డాక్టరంటే అపరిమితమైన భయం పట్టుకుంది రామానికి. బిత్తర చూపులతో లోనికి పారిపో ప్రయత్నించేవాడు. వాళ్ల అమ్మ, నాన్న ఎంత బుజ్జగించినా అతనిలో ఆ భయం పోలేదు. ఆఖరుకు నాచే చెప్పించారు. తెలిసీ తెలియని జ్ఞానంతో రామానికి బోధించాను నేను, మందు పుచ్చుకోటం అతని మంచికేనని.


"నెప్పి వేస్తుంది రాజ్యం" అనేవాడు.

"కొంచెం నెప్పేగా. అదీ ఎన్నిరోజులు. మందు తీసుకుంటే నీకు వేగంగా నయం అవుతుంది. తరువాత మనం ఎంచక్కా ఆడుకోవచ్చు" అనే దాన్ని.

రామం కళ్లలో కొద్దిగా ఆశ తొంగిచూసేది. పాలిపోయిన అతని పెదాలపై చిరునవ్వు విచ్చుకునేది. తనకు ఒంట్లో బాగయ్యాక ఏంచేయాలో చెప్పేవాడు. అంతచిన్న వయస్సులోనే చక్కని భావనాశక్తి వుండేది రామానికి. కబుర్లు చెబుతున్నపుడు అతనికళ్లు ఒలకబోసే కాంతులు ఎప్పుడూ నన్ను వెంటాడుతూనే వుండేవి. కాని నేను వెళ్లిపోగానే మళ్లీ అతనిలో ఉదాసీనత కనబడేదట.

"అమ్మాయ్, రాజ్యలక్ష్మి నీతమ్ముడిని నువ్వే కాపాడుకోవాలి" అంటూ అత్తయ్య కళ్లనీరొత్తుకునేది.

రామం నన్ను వదలి వుండటానికి సమ్మతించేవాడుకాదు. నేను కాసేపు కనుమరుగవుతే కలతనొందేవాడు. "అప్పుడే బడికి వెళ్లాలా రాజ్యం" అనేవాడు—దీనంగా. ఆవాక్యంలో నేను తనని వదలి బడికి వెళ్లిపోతున్నాననే భావం, తను బడికి రాలేకపోతున్నాడన్న భావన కలగాపులగంగా కనుపించి నన్ను బాధించేది. నన్ను తన దగ్గిర వుంచుకోవా



లనే తాపత్రయంతో రామం తన అహాన్ని చంపుకో పోగాడు. "ఆడపిల్లల ఆటలు" అని ఏవగించుకునే వాడు "గచ్చనకాయలు ఆడదామా ?—బొమ్మల పెళ్లిళ్ల చేద్దామా?" అనేవాడు. నేను వరండాలో బొమ్మల పెళ్ళిళ్ల జరిపిస్తే పడకకుర్చీలో పడుకుని మౌనంగా తిలకించేవాడు.

నావల్ల రామానికి మానసికశాంతి లభిస్తూందని అత్తయ్య త్వరలో గ్రహించింది. రోగికి మానసిక శాంతి అత్యవసరంకదూ? అందుకని ఆమెనన్ను క్రితంకంటే ఎక్కువ ప్రేమతో చూడసాగింది. అందులో కాస్త స్వార్థం వుందేమో, కాని, నాకు మటుకు అత్తయ్య ప్రేమలో కపటం కను పించలేదు.

రామం బలవంతాన ఒకరోజురాత్రి వాళ్లఇంట్లోనే పడుకున్నాను. పదిన్నర ప్రాంతాల్లో అమ్మవచ్చి కేకేసుక వెళ్లింది. హాల్లో నాన్నగారు పచారు చేస్తు న్నారు. నామనసెందుకో భీతినొందింది. నేరస్తు రాలిలా నుంచున్నాను నాన్నముందు.

"ఫో— నీగదిలోకి వెళ్లి పడుకో. మరోసారి అటు వెళ్లావంటే కాళ్ళు విరగగొడతాను"అన్నారు నాన్నగారు.

తరువాత అమ్మని కేకలేశారు.

"వెళ్లికాసేపే అయిందండీ....."అంది అమ్మ.

"అయిదు నిముషాలు చాలవూ అంటువ్యాధి రావ టానికి! ఇకముందు నుండేనా జాగ్రత్తగావుండు" అన్నారు నాన్న.

అమ్మ ఏదో చెబితే తీవ్రంగా విమర్శించారు. నాన్నగారికంతకోపం రావటం నేనేనాడూ చూడ లేదు. గదిలోకి వెళ్లి మంచంమీద పడి నిశ్శబ్దంగా రోదించసాగాను. అమ్మ నామనసు కొద్దిగా గ్రహిం చినట్లుంది. దగ్గరగాకూర్చుని నా కన్నీరు తుడిచి సముదాయించ సాగింది.

"చూడు రాజ్యం, రామానికి జబ్బువస్తే నువ్వు బాధపడుతున్నావుకదూ? అలాగే నీకూ జబ్బు వస్తే మేమెంత బాధపడతాం చెప్పు? నువ్వెళ్లి ఎప్పుడూ రామం దగ్గర కూర్చుంటే నీకూ ఆ జబ్బు రాదూ?" అంది.

నాకావిషయం రుచించలేదు. రామం దగ్గర కూర్చున్నంత మాత్రాన నాకెందుకు జబ్బువస్తుందో అవగాహన అవలేదు. నాన్నకోమారు జ్వరంవస్తే అమ్మ ఎప్పుడూ నాన్న దగ్గరే కూర్చునేదే—మరి అమ్మకి జ్వరం రాలేదుగా?ఇలాంటి సందేహాలు ముప్పిరి గొన్నాయి. అమ్మమాటలు, నాన్న చేతలు రామా నికీ నాకూ వున్న అనుబంధాన్ని అప్పుడే త్రెంపి వేసినట్లనిపించాయి. ఇకనుండి రామాన్ని చూడ టానికి వెళ్లరాదన్న విషయం అతిగా కలచివేసింది నన్ను. రాత్రంతా రోదిస్తూండి పోయాను.

రోజులు భారంగా గడవసాగాయి. బడినుండి తిరిగి వచ్చాక నేను రామం ఇంటివేపు వెళ్లకుండా అమ్మ కంట కనిపెట్టుకుని వుండేది. వీధివేపు అడుగు వేశానంటే "ఎక్కడికే?" అనేది. బిక్క చచ్చి వసార్లో కూలబడేదాన్ని. ఎదురింటి వరం డాలో పడకకుర్చీలో కూర్చుని వున్న రామం దీన మైన చూపులు నన్ను ఆకట్టి వేసేవి. కాని, నిస్సహాయ స్థితిలో వుండిపోయాను నేను. మరో సారి వసార్లోంచి కాలు కదిపినందుకు చెళ్లున చెంప దెబ్బ ప్రసాదించారు నాన్నగారు. పరిస్థితులు భౌతికంగా నన్ను రామం దరిజేరక బంధించినా మనసు మటుకు అతని చుట్టూ పరిభ్రమిస్తూం డేది. నాకు జ్వరం వచ్చినపుడు బడికి సైతం వెళ్ల కుండా నామంచం దగ్గిరే కూర్చుని వున్న రామం ముకుళిత వదనం పదేపదే స్మృతిపథంలో మెదలేది. అటువంటి అమృతమూర్తితో అయిదు నిము షాలు మాట్లాడి మనసులోని బాధనుసైతం వెళ్ల గ్రక్కుకోలేని దౌర్భాగ్య పరిస్థితి నాది!

ఓరోజు ఉదయం అత్తయ్య మాయింటికి వచ్చింది. అమ్మలో ఒక రకమైన తత్తరపాటు కన పించింది నాకారోజు. అత్తయ్య కంఠంలోని ఆర్ద్రత నాహృదయాంతరంగంలోసుళ్లు రేపింది. రోజూ రాత్రి రామం నాపేరు నిద్రలో కలవరి స్తున్నాడట. "రాజ్యం మన ఇంటికి ఎందుకు రావ టం లేదు."అనడుగుతున్నాడట. "అమ్మారాజ్యాని కెందుకో నామీద కోపం వచ్చిందే" అనేవాడుట. పరిస్థితి ఇలాగే వుంటే, ఎన్నిమందుల పుచ్చుకున్నా లాభం లేదని, రామం మానసికంగా కృశించి పోతున్నాడని అత్తయ్య కళ్లనీరెట్టుకుంది. రోజూ ఒక్కసారి వచ్చి మాట్లాడించి వెళ్లటానికి అనుమతి ఇవ్వమని అమ్మని బ్రతిమాలింది. అమ్మమాత్రం ఖరాఖండిగా వీల్లేదంది. ఏరకమైన సహాయం కావాలన్నా చేస్తాం, ఇది మాత్రం వీల్లేదంది. వాళ్లకి రామం ఎంతముఖ్యమో, నేను తమకీ అంతే నన్నది. కళ్లనీళ్లతోనే అత్తయ్య వెళ్లి పోయింది.

అమ్మమీద కోపం వచ్చింది నాకారోజు. మధ్యా హ్నం బడికి వెళ్లకుండా దుఃఖిస్తూండి పోయాను. సాయంకాలం చెరువు కట్ట ఆంజనేయ స్వాముల వారి గుడికి వెళ్లాను నిర్జీవంగా వున్న ఆలయ ప్రాంగణం విషాదంగా అగుపడింది నాకు. విగ్రహాని కెదురుగా నుంచొని కళ్ళు మూసుకుని దండం పెట్టాను. రామానికి నయం అవుతే కొబ్బరి కాయ కొడతానని మ్రొక్కుకున్నాను.

"రోజూవస్తున్నావేమిటమ్మాయ్" అని పల రించాడు పూజారి.

విషయం చెప్పాను.

విచిత్రంగా వీక్షించాడు నన్ను కాసేపు. తరు వాత కుంకుమ పొట్లంకట్టి యిచ్చి, కాసింత ప్రసా


పిల్లి మార్కు
పాన్ మసాలా పౌడర్

వక్క తమలపాకులతో, ఇది ఒక చిటికెడు వేసుకుంటే ఏలకులు, లవంగాలు వగైరా ఏవి అవసర ముండదు. అన్ని సుగంధ పదార్థములు దీనిలోనే ఉన్నవి. మీ తాంబూలము నకు సువాసన, రుచి ఇచ్చును.

సాంపిలు వివరములకు వ్రాయండి:




కృష్ణాపుష్కరం ఎగ్జిబిషన్ బహుమతులు:

* బుష్ బెంజో ట్రాన్సిష్టరు
* స్టెయిన్‌లెస్ స్టీల్ టిఫిన్ కారియర్
* స్టీల్ ఫోల్డింగు కుర్చీ

ఇంకా ఎన్నో బహుమతులు

విజయవాడ కృష్ణా పుష్కరం ఎగ్జిబిషన్ స్టాల్ నెం. 161-B కి తప్పక దయచేసి, బహుమతి కూపనులను పొంది, పై బహు మతులను గెల్చుకొనండి.

అరోమాటిక్ కెమికల్ అండ్ ఆయిల్ కంపెని,
7 A, సింగన్న నాయిక్ వీధి, మద్రాసు-1.

P. B. నెం. 1267 ఫోన్: 22099

SWASTIK

తం చేతులో వుంచాడు.

"ఈ ప్రసాదం తింటే రామానికి నయమవుతుందాండీ?" అన్నాను.

"ఓ! తప్పకుండా" అన్నాడు.

పరుగు పరుగున ఇంటికి చేరుకున్నాను. ఆరాత్రి అందరికి కన్ను కప్పి రామాన్ని చేరుకున్నాను. నన్ను చూడగానే రామంలో కలిగిన సంతోషం వర్ణనాతీతం. కాని, మరుక్షణంలో అతనిముఖం చిన్న బోయింది.

"నువ్వు నాదగ్గరకు రాకు రాజ్యం" అన్నాడు.

దెబ్బ తిన్నట్లు చూశాను.

"నీక్కూడా జబ్బు వచ్చేస్తుంది రాజ్యం. నాలా నువ్వు పీలబడిపోతావు. వెళ్లిపోరాజ్యం"—అతని పెదాలు వణుకుతున్నాయి. కనుకొలుకుల్లో నీరు తొణికిస లాడింది.

"ఎవరు చెప్పారు?" అన్నాను.

"అమ్మ"

"అంతా అబద్ధం. నాకేమీ జబ్బురాదు" అన్నాను

రామంలో ఎలాంటి మార్పు లేదు. "అమ్మ అబద్ధం చెప్పదు. నువ్వు వెళ్లిపో రాజ్యం" అన్నాడు.

అతని మాటలు కర్కశంగా ధ్వనించాయి. అవుతే మాటల వెనకవున్న నిగూఢమైన బాధ, అంతకంటే నాపైగల అపారమైన ప్రేమ నన్ను బంధించి వేసింది.

"వెళ్లిపో రాజ్యం—వెళ్లిపో" గట్టిగా అరచి తల ప్రక్కకు త్రిప్పేసుకున్నాడు రామం.

అలోగా అత్తయ్య అటుగా వచ్చింది. ధార మిలలాంటి ఆవిడకళ్లు పరిస్థితిలోని అసహాయతను, దీనత్వాన్ని ఎత్తి చూపుతున్నాయి. రామంకంటే పీలబడిపోయిందామె. నన్ను చూడగానే 'ఎందుకమ్మా ఇక్కడికి వచ్చావు" అంది. విషయం చెప్పి ప్రసాదాన్ని అందించాను.

## ధార

"నాతల్లే" అంటూ అక్కున జేర్చుకుందామె. ఆణిముత్యాల్లాంటి నీటిబిందువులు నా శిరస్సుపై జలజలా రాలాయి. అత్తయ్య కౌగిట్లో అంతులేని శాంతి లభించినట్లయింది. అలాగే ఎంతసేపు ఉండిపోయానో చెప్పనేలేను.

నాశిరస్సు నిమురుతూ, అప్యాయంగా అంది అత్తయ్య "నువ్వు ఇంటికి వెళ్లిపోమ్మా రాజ్యలక్ష్మి. రామానికి త్వరలో నయమై పోగలదు. డాక్టరు గారు చెప్పారు. అటు తరువాత మీరిద్దరూ కలిసి ఆడుకోవచ్చు" అని.

నానోట మాటలు పెగల్లేదు. అత్తయ్య నేపోసారి, రామం నేపోసారి పిచ్చిచూపులు చూసి నేను తిరిగి వచ్చాను. ఆరాత్రి నాకు విచిత్రమైన కల వచ్చింది. ప్రసాదం తిన్నరామం కులాసా అయినట్లు, మేమిద్దరం కలసి ఆడుకున్నట్లు! కాని కలలు జీవితాలు కాలేవుగా!

నేను దగ్గర లేని లోటును విస్మరించేందుకు, రామం మనసు మరో వేపు మళ్లించేందుకు అత్తయ్య, మామయ్య చేసిన ప్రయత్నాలు నాకు అప్పట్లో సరిగ్గా అర్థం కాలేదుగాని, ఈనాడు కళ్లకు కట్టినట్లు తోస్తున్నాయి. రామానికి మామయ్య ఎక్కడి నుండో ఓచిన్నకుక్కపిల్లను తీసుకువచ్చి యిచ్చారు. తెల్లనిదేహం, చెవులదగ్గిర నుండి జారుతున్న పట్టు లాంటి జూలులో ముద్దుగా వుండేదది. మెడదగ్గిర మటుకు నల్లని మచ్చ ఒకటి వుండేది. చిన్న కాళ్లతో అది రామం చుట్టూ చెంగుచెంగున ఎగురుతూంటే భలే ముచ్చట వేసేది. కొద్ది రోజుల్లోనే ఆ కుక్కపిల్ల అంటే అపారమైన ప్రేమ ఏర్పడ్డది రామానికి. అవుతే అయిదో రోజునుండి దాన్ని దూరంగా వుంచ సాగాడు. దగ్గరగా వస్తేతరిమి కొట్టేవాడు. దాని మెడకో గొలుసువేసి వరెండాలోని చివరి స్తంభానికి కట్టివేసి పడకకుర్చీలో కూర్చుని వుండే వాడు. రహస్యంగా మరోసారి కలుసుకున్నపుడు కారణం అడిగితే "దానికీ జబ్బు వస్తే ఎలా రాజ్యం" అన్న రామం సమాధానం అంతులేని వేదనని రగిల్చిందినాలో.

రామానికి ప్రొద్దుపోవటానికి మామయ్య తెచ్చియిచ్చిన మరో సాధనం బైనాకులర్స్. దానితో కొద్ది దూరంలో కొండపై అప్పుడే నిర్మింపబడుతున్న కట్టడాన్ని తిలకిస్తూండే వాడు రామం. దాదాపు వంద అడుగుల పైబడి వున్న ఆకట్టడపు స్తంభాలు తెల్లని పెయింట్‌తో ఎండలో నిగనిగలాడేవి. దానిపై అధిరోహించి కట్టడాన్ని పూర్తి చేస్తున్న మనుష్యులు చీమల్లా గోచరించేవారు. దాన్ని చేరుకోటానికికొండపైకి వేసిన తెల్లని సిమెంటు రోడ్డు పాములా మెలికలు తిరుగుతూ చిత్రంగా చూపట్టేది. ఆకట్టడం పైనుండి త్రాటినందుకుని వేగంగా పనివారు క్రిందకు జారుతూంటే రామం ఆసక్తిగా చూసేవాడు. అంతటితో ఆగలేదు అతను. అలసటను, నీరసాన్ని లెక్కజేయక ఆకట్టడపు మోడల్‌ను తయారు చేయటం మొదలెట్టాడు. పెన్‌నైఫ్‌ని తీసుకుని వెదురు బద్దలను సన్నగా చీలుస్తూంటే రామం నుదుట చెమట బిందువులు ముత్యాల్లా ఆవరించుకునేవి. వాళ్ల నౌకరొకతను అప్పుడప్పుడు ఈ పనిలో సాయపడుతూండేవాడు. దారం, జిగురు, రంగు కాగితాలు, కత్తెర దగ్గిర వుంచుకుని దీక్షగా పరిశ్రమిస్తున్నరామం, ఆకట్టడాన్ని నిర్మిస్తున్న వారికంటే గొప్పగా కనబడేవాడు నాకు. రోజూ ఎదురుగా వున్న ఆకట్టడం ఎంతసాగితే, అంత వరకు సాగేది రామం నిర్మాణం. సాయంకాలం కూలీలు దిగిపోగానే, రామం కూడ తన పని ఆపేసి కుక్కపిల్లను కట్టిన స్తంభంప్రక్కనే దాన్ని వుంచి తదేకంగా రెండిటివంక చూస్తుండే వాడు.

రామం కడుతున్న కట్టడం దాదాపు నాలుగు అడుగులు ఎత్తు వుండేది. దాని పెరుగుదుతో పాటు రామంతో నాఎడబాటు పెరగ సాగింది. నిస్సహాయస్థితిలో అతనివేపు చూస్తున్న నన్ను చూసి ఒక్క చిరునవ్వు నవ్వేవాడు రామం. ఆ చిరునవ్వే ఎంతో బలం యిచ్చేదినాకు. రోజూ దేవుడి గుడికి వెళ్లటం మటుకు మానలేదు నేను.

ఒకరోజు సాయంకాలం ఎంత ప్రయత్నించినా గుడికి వెళ్లలేక పోయాను. కొండమీది కట్టడం దాదాపు పూర్తయినట్లుంది. పైభాగాన చిన్నని రెండు వలయాలు నిర్మింపబడ్డాయి. వాటిని తనూ నిర్మించటానికి విశ్వప్రయత్నం చేస్తున్నాడు రామం. కాని, ఎందుకో కుదరటం లేదు. సన్నని వెదురు బద్దని, గుండ్రంగా వంపితే పుటుక్కున విరిగి పోయింది.!

రాత్రి హోరుమని వర్షంవచ్చింది. కళ్లు మిరుమిట్లు గొలిపే మెరుపులు, చెవులు చిల్లులు పడేలా ఉరుములూనూ. దూరాన ఎక్కడో



డుగు వద్ద శబ్దం అయింది. నాకెందుకో భయం వేసింది. వసార నేను కిటికీ రెక్క తెరచి, రామం ఇంటివేపు చూశాను. చీకటిగా వుంది. పెంకుల మీద వానధారపడి రొద పల్పుతూంది. వీథిలో నీళ్లు ఎత్తుగా ప్రవహిస్తూ తూములలోకి దూసుకుపోతున్నాయి. అంత వర్షంలోనూ రామం వాళ్ల వరండాలో కట్టివేయబడి వుంది కుక్కపిల్ల. హోరులోనూ దానికంఠం దీనంగా వినబడు తూంది. ఆకాశంలో హఠాత్తుగా ఒక చీలిక ఏర్పడింది. తళుక్కున మెరిసిన మెరుపు వెలుగులో రామం కట్టిన కట్టుడం నేలపై ఒరిగి పోయివుంది.

కిటికీలోంచి వస్సని జల్లు మొహాన పడింది. వణుకుతున్న చేతులతో రెక్కబిగించి వచ్చి మంచం మీద కూర్చున్నాను. ఈదురుగాలి, చలి, మెరుపులు, ఉరుములు చిత్రమైన వాతావరణాన్ని కల్పించి భీతిని నెలకొల్పుతున్నాయి. తెల్లవారకట్లగాని నిద్ర పట్టలేదు నాకు.

ఉదయం ఎనిమిదింటికి కాబోలు మెలకువ వచ్చింది. బద్ధకంగా కళ్ళు తెరచాను. చాల రోజుల క్రితం మాయింట్లో రామం వదిలేసి వెళ్ళిన గాలిపటం కన్పించింది గూట్లో. ఇంటి కప్పులోని గాజుటద్దంగుండా దానిపై పడుతున్న ఎండ ఎర్రని రంగును నలుమూలలా విరజిమ్ము తూంది. గూట్లోనుండి బయటపడిన దాని పొడుగాటి పచ్చని తోక, తెల్లని గోడపై నిర్జీవంగా నాట్యం చేస్తూంది. గాజు పొడిని పులుముకుని వున్న లావుపాటి దారపుకండె సరా జితుడిలాగ నేలపై పడి దొర్లుతూంది. ఆకండె తీసి గూట్లో పడేసి, వీధిలోకి అడుగుపెట్టాను.

ఎదురుగా రామం ఇంటికి వేసినతాళం వెక్కిరిస్తూ కనబడింది!

రామం కట్టిన కట్టుడం వీథిలోకి పడిపోయి, నామ రూపాలు లేకుండా పోయివుంది.

ఒకక్షణం సంభ్రమం, దిగులు, దుఃఖం ముప్పిరి గొన్నాయి నన్ను. ఉద్వేగంతో మనసు ఎగసి పడింది. భయంతో వెర్రికేక వేసి పడిపోయాను. మళ్లీ కళ్లు తెరిచే సరికి అమ్మ ఒడిలో వున్నాను. నాన్నగారు కంగారు పడుతున్నారు. తెలివి రాగానే రామాన్ని గురించి ప్రశ్నించాను. అమ్మ చెప్పిన విషయు సారాంశం ఏమిటంటే రామాన్ని ఉదయం ఆరింటి బండికి మదనపల్లె తీసుక వెళ్లారని.

"ఎందుకూ?" అన్నాను.


"అక్కడ పెద్ద ఆస్పత్రి వుంది. తొందరలో రామం కుశాసాగా తిరిగి వస్తాడు. నువ్వు దిగులు పడకు. ఉదయం రిక్షా ఎక్కుతున్నపుడు నీకు తన కుక్కపిల్లని ఇచ్చివెళ్లాడురామం" అంది అమ్మ.


రామం ఊరికి వెడుతున్నప్పుడు నాకెందుకు మెలకువరాలేదో అని నన్ను నేను దూషించుకున్నాను. వెడుతున్నపుడు నాతో మాటవరుసకు ఒకముక్క కూడ చెప్పకుండా వెళ్లిపోయిన రామంపై కొంచెం కోపం వచ్చింది. అవుతే అమ్మ అన్నట్లు పెద్ద ఆస్పత్రిలో అతను త్వరలో కోలుకుని ఇంటికి వచ్చేస్తాడన్న విషయం మటుకు తెరపి ఇచ్చింది.


## చాల మంది కొఱకై వంట చేస్తున్నారా?
## తొందరగా వంట చేస్తున్నారా?
## తక్కువ ఖర్చుతో వంట చేస్తున్నారా?

# కాల్ గ్యాస్

## మీరు వంట చేసినచో ఇది చాల తేలిక.





కాల్ టెక్స్ వారి ఉత్పత్తి

కాల్గ్యాస్-ఒక ఆధునిక వంటచెఱకు-ఇది హోటళ్ళకు, రెస్టరెంట్లకు, ఆసుపత్రులకు, మరియు హాస్టళ్ళకు తప్పక కావలసినది.

ఎందు చేతనంటే, కాల్గ్యాస్, మంచి వంటకాల తయారీకి కావలసిన అతివేగమైన మార్గాన్ని, స్వల్పకాలంలో వేడినిచ్చు గుణంద్వారాను, సమయాన్ని, సొమ్మును రక్షించుట ద్వారాను, అంద చేయుచున్నది. వాడుట అతి సులభము. అవసరమైనప్పుడే వెలిగించి, ఆర్పుకొనవచ్చును. పరిశ్రమ మరియు ఖర్చులో తక్కువకూడాను. వంటచేయుటలో కాల పరిమితిని గంటల వరబడి తగ్గించివేయును.

కాల్గ్యాస్ సురక్షితమైనది. కాల్గ్యాస్ మీ వద్దకు జాగ్రత్తయిన స్టీల్ సిలిండర్లలో వస్తుంది.

**ఇంటికివచ్చియిచ్చు సర్వీసుకలదు.**

సోల్ డిస్ట్రిబ్యూటర్లు:- **ఈస్ట్ కోస్ట్ గ్యాస్ కో.**

43-9-5 కో-ఆపరేటివ్ కాలనీ, ద్వారకానగర్, విశాఖపట్నము-4 టెలిఫోను: 3516 కన్నమరా ఎనెక్స్, మౌంట్ రోడ్, మద్రాస్-2, టెలిఫోను: 83428


ఏజంట్లు గల స్థలాలు:- మద్రాస్, కాకినాడ, విశాఖపట్నం విజయవాడ, ఏలూరు, గుంటూరు, పాలకొల్లు, రాజమండ్రి నెల్లూరు, విజయనగరం మచిలీపట్నం,సేలమ్. కాటపాడి, ఒంగోలు, వరంగల్, పాండిచెరీ, కాంచీపురం,కర్నూలు, చిత్తూరు, తిరుపతి, బొబ్బిలి, పార్వతీపురం,రామచంద్రపురం, సోంపేట, బరహంపూర్, నర్సారావుపేట, శ్రీకాళహస్తి గూడూరు, జైపూర్, ఖమ్మమ్, ఎరోడ్.

C-GAS-G-5-68 TL

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడెన్సాతో
చికిత్సను పొందండి
-శస్త్రచికిత్స
అవసరములేదు!
DOL-327 TEL

**1968—69 లో మీ అదృష్టము**

మీరు ఒక పోస్టు కార్డుమీద యే పుష్పము పేరునైనా వ్రాసి, మీ అడ్రసు తెలుపండి. మేము మీకు రాబోవు పన్నెండు నెలలో జరుగు ముఖ్య సంఘటనల అనగా వ్యాపారంలో లాభ నష్టాలు, సర్వీసులో ప్రమోషన్ ట్రాన్స్ఫరు, పెళ్లి, జననం, వివాహ సుఖ సంతోషాలు మరియు వేరు నక్షత్రాలకు శాంతి చేసుకొను విధానములు రు. 1-25 లకే పంపెదము. పోస్టేజిఖర్చునంపక ఫలము చదివి తృప్తి చెందగలరు.



PT. DEV DUTT SHASTRI
RAJ JYOTSHI (MAP)
P. B. 86. JULLUNDUR CITY.

**3 నెలలు ఉచిత బహుమతి**

స్త్రీలకు అందాన్నిచ్చె కాశ్మీర్ ఆర్ట్ చీరెలు సరికొత్త ఆకర్షణీయమైన నమూనాలలోను రంగులలోను యీ ఋతువుకు తగినట్లు మావద్ద గలవు పెద్ద సైజులో మాత్రమే లభించును. 1 డీలక్స్-చీరెరు. 11లు; 2కి రు. 20లు; 3 కి రు. 28లు; 4కి రు. 36/- రెండు లేక అంతకు పై చీరెలకు ఆర్డరు పంపిన వారికి బ్లౌజు గుడ్డ ఉచితం మీ ఆర్డరును పోస్టు పార్శిల్ ద్వారా పంపెదము.



ARVIND AGENCIES (APW-22)
P. B. 1408. Delhi-6.

# చా ర

కుక్కపిల్ల కోసం ఇల్లంతా వెదికాను. కనుపించ లేదు. కాసేపటి తరువాత ఎదురింటి వంటపాలో చూశాను దాన్ని. రాముం పడకకుర్చీ వేసుకుని కూర్చునే ప్రదేశాన్ని నాలుకతో రాస్తూ, వింతగా తోక నాడిస్తూంది. వెళ్లి ఇంట్లోకి తీసుకవచ్చాను కాని మధ్యాహ్నానికంతా తప్పించుకుని, ఎదురింటి వరెండాలోకి వెళ్లిపోయింది. పళ్లెంలో పాలుపోసి అక్కడికే తీసుకవెళ్లి దానిముందు వుంచాను. వాసన సైతం చూడలేదది.

రెండో రోజూ అంతే. మరికొన్ని రోజులు గడిచే సరికి కుక్కపిల్ల నీరసించిపోసాగింది. తళ తళలాడే దాని కళ్లెందుకో నిర్జీవంగా అగుపడేవి. మెడచుట్టూ పట్టులా మెరసే తెల్లని జుత్తు రాలిపోయింది. బొమికలు వెళ్లుకొచ్చాయి. కాస్తయినా తిండి పదార్థాలని ముట్టుకునేదికాదు. ఎప్పుడూ స్తంభం చుట్టూ తిరుగుతూ ఆ ప్రదేశాన్ని నాలుకతో రాస్తూ కుయ్ కుయ్మని అరుస్తూండేది. అటు తరువాత ఒకరోజు అది కనుపించలేదు. నౌకరుతో ఊరంతా వెతికించింది అమ్మ. నాకు తెలిసిన పరిసరాలన్నీ నేనూ గాలించాను. అయినా లాభం లేక పోయింది. కుక్కపిల్ల మళ్లీ కనబడలేదు.

కుక్కపిల్ల మాయమై పోయాక ఆ ఇంటిలోను, పరిసరాల్లోను ఏర్పడ్డ శూన్యత గుండెను దిగులుతో నింపేది. నాపరితాపాన్ని, వాత్సల్యంతో అణగార్చి వెయ్యటానికి రాముంలేడు. నాలో నిన్న స్నేహ నీడలా ఆవరించుకో సాగింది. మనసు మునుపటి ప్రశాంతతను గోల్పోయి శిథిలమై పోయింది. చైతన్యం ఇంకి పోయింది. భావనలు హారతి కర్పూరంలా హరించి పోసాగాయి. బెంగతో నాపెదవులెప్పుడూ 'రాముం—రాముం'అంటూ పలవరిస్తూనే వుండేవి.

క్షణం కళ్లుమూస్తే రాముం మూర్తి కనుపించేది. వీధి వసార్లో, పెరట్లోని మసక నీడల్లో రాముం తిరుగుతున్నట్లే వుండేది. నీరు నిండిన కాలువగట్టు పైన, చల్లని ఇసుక తిన్నెలపైన రాముంతో కలిసి ఆడుకున్నట్లే వుండేది. రాముం కోసం దిగులు, బాధ. రోజులు గడచేకొద్దీ పెరుగుతున్న మమకారంతో మెలికలు త్రిప్పుతున్న దుఃఖం! కాని, కారుమెయిళ్లు క్రమ్మిన నల్లని ఆకాశంలో మూలగా మినుకుమనే నక్షత్రంలాగు, అనంతమైన విశ్వంలో అణువులాగురాముం తిరిగి వస్తాడన్న భావన మటుకు నన్నంటుకుని ధైర్యం యిచ్చేది.

తరువాత నెల రోజుల్లో మాకా వూరు నుండి ట్రాన్స్ఫరైంది. ఆ ప్రాంతాల నుండి దూరంగా సుదూరంగా వెళ్లిపోయాం మేము. ఏళ్లు గడచి పోయాయి. జ్ఞాపకాలు మటుకు మరుగున పడ లేదు. రాముం నా కళ్లలోనే మెదలుతూండేవాడు. దీప్తివంతమైన మోహం, చిలిపిగా నవ్వే కళ్లు, అలవోకగా నుదురు మీద రేగు తున్నముంగురులలో నా వంక అప్యాయంగా తిలకించే ముఖారవిందం నేనేనాడూ మర్చిపోలేను. దివ్య సౌందర్య మూర్తి రామాన్ని, వ్యాధితో చిక్కిపోయిన రామాన్ని పోల్చి చూసుకొని క్షణం వుండదు. ఒక రకంగా నాకు ఏకాంతం లేదు. రాముం మూర్తి నిశ్చలంగా నా హృదయంపై చిత్రించబడి వుంది. విషాదమైన హస్తంతో పురివేయబడ్డ రెండు పసిదారాలు విడిపోవటం సులభం కాదు. ఎన్నో అనుభవాల మధ్య నలుగి పోతున్నా, మా స్నేహం స్ఫురణకు రాని సమయం వుండదు. గడచిపోతున్న కాలం నాలో చెరపివేయని గాయమది.

* * *

అక్కయ్యగారు చెప్పటం ఆపేశారు. నిర్భేద్యమైన నిశ్శబ్దం ఆవరించుకు పోయింది డాబాపై. చంద్రుడు మేఘాల చాటుకు తప్పుకున్నాడు. మెల్లగా వీస్తున్న గాలి స్థంభించి పోయింది. వేప చెట్టు ఆకుల్లో కదలిక లేదు. వేపపూత రాలటం సైతం ఆగిపోయింది.

నారాయణమూర్తి ఇంకా పిట్టగోడకు జేరగిలబడి వున్నారు. ఆయన నోటిలోని చుట్ట కొడిగట్టి ఆరిపోయివుంది. మధ్య మధ్యలో ప్రశ్నలు అడుగుతూ సందేహ నివారణ గావించుకున్న మాలతి కూడ మౌనంగా వుంది.

బాబిగాడు నిద్దర్లో నవ్వులనింకా ఒలకబోస్తున్నాడు.

అక్కయ్యగారు అన్నారు "మిమ్మల్నందరినీ విషాదంలో ముంచేశానా ఏమిటి?" అని.

ఎవ్వరూ మాట్లాడ లేదు.

మళ్లీ ఆవిడే అన్నారు "చాలా ప్రొద్దుపోయింది. ఇక పడుకుందాం" అని.

ఈ మాటూ సమాధానాలు లేవు. మాలతి మటుకు లేచి మర చెంబులోని మంచినీరు గ్లాసులో పోసుకుని త్రాగి, తిరిగి ప్రక్కమీద వాలింది. చుట్ట విసిరి పారేసి వెల్లకిలా పడుకుని ఆకాశంలోకి చూస్తున్నారు నారాయణమూర్తి. బాబిగాడికి దగ్గరగా జరిగి కళ్ళు మూశాను నేను.

ప్రశాంతంగా తెల్లవారింది. లేచి చూసేసరికి డాబా మీద నుండి అందరూ దిగిపోయి వున్నారు.

అక్కయ్య గారు వెళ్ళిపోవటానికి సంసిద్ధులయివున్నారు. సూట్ కేసులను కారు డిక్కీలో పడవేయించింది మాలతి. డ్రయివింగ్ సీటులో వీరాస్వామి దర్జాగా కూర్చుని వున్నాడు. ఆ క్ష

కుడివేపు సూరి కూర్చుని పేరాస్వామి నేదో ప్రశ్నిస్తున్నాడు. కాఫీ సేవిస్తూ కిటికీలోంచి మాలతి చేస్తున్న హడావిడిని చూస్తూండి పోయాను నేను.

అక్కయ్యగారు గదిలోకి వచ్చారు.

"వెడుతున్నా మండోయ్ మరదిగారూ" అందామె

"మంచిది" అంటూ చిన్నగా నవ్వాను.

ఆవిడ వెనుదిరిగింది.

గ్లాసులోని కాఫీ ఒక గుక్కలో ఖాళీ చేసి "ఒక్క మాట" అన్నాను. ఏమిటన్నట్లు చూసిందామె.

"నిన్న రాత్రి మీరో కథ చెప్పారు గుర్తుందా? అందులో ఒక సందేహం వస్తూంది నాకు" న్నాను

నవ్విందామె "మీకా విషయం ఇంకా గుర్తుం దన్నమాట. నేను చెప్పింది కథ కాదు. మాటల సందర్భం వచ్చి నా చిన్నతనంలోని సంఘటన చెప్పాను. ఇంతకీ ఏమిటి మీ సందేహం?" ంది.

చేతిలోని గ్లాసును బల్ల మీద వుంచుతూ "మీకా చిన్నతనంలోని రామం మళ్లీ జీవితంలో తారసపడితే ఎలా వుంటుంది?" న్నాను.

మళ్లీ మందస్మితం నల్పిందావిడ "మీరు చాలా తమాషాగా ఆలోచిస్తారండోయ్ మరిది గారూ. నిజ జీవితంలో మీరు చెప్పినట్లు జరగదు. ఒక వేళ అలా సంభవించినా, నాటకీయంగాను, అసహజంగానూ వుంటుంది. అలా జరగటం ఆనందదాయకమే అయినా ఆమోదకరం కాదు" అంది.

"ఎందుకని?"

"మీరు ఈ ప్రశ్న అడగకుండా వుండాల్సింది. నేను సంతృప్తికరమైన సమాధానం ఇవ్వలేనేమో. అవుతే ఒకటి మటుకు నిజం. చిన్నతనంలో పసి హృదయంపై అమాయకంగా పడ్డ అనుభూతి అది. సంఘటన జరిగాక రామం ఏమయ్యాడో— బాగుపడ్డాడో, లేక చనిపోయాడో అన్న సంశయమే ఈ అనుభూతిని నాలో ఇంకా మిగిల్చి వుంది. రామం నిజ జీవితంలో మళ్లీ తారసపడ్డాడే అనుకోండి. అపరిమితమైన ఆనందం కల్గి వచ్చునేమో. కాని అది క్షణికం మాత్రమే. తరువాత ఐనా నేను, రామం కలసి జీవించ లేము. అతని జీవితం అతనిది, నా జీవితం నాదీనూ. అవుతే ఈ అనుభూతి సైతం మాయమవుతుందప్పుడు. నా అనురక్తి చిన్ని రామానికే. అనురాగం అమాయక మూర్తియైన ఆ పసివానికే. ఈ తపన ఒక విలక్షణమైన ఆనందానికి అనురూపం మటుకే. బ్రతికి వుంటే రామం ఎదిగి వుంటాడేమో కాని నా మనసులో మటుకు అతని ఆకృతికి ఒకే పరిధి వుంది. అది చిన్నతనం. పరిధి చెదరిపోతే ఆకృతి చెదరిపోతుంది. చిన్నారి రామంమూర్తి నా మనసులో నిలవదు ఇక. హృదయ కుహరపు ఒడ్డుపై జ్ఞాపకాల కెరటం వదలిపోయిన చార ఈ అనుభూతి మరదిగారూ. మరో కెరటం వస్తే తుడిచి వేయబడకుండా వుంటుందంటారా?"

నవ్వాను నేను!

మాలతి హడావిడిగా గదిలోకి వచ్చింది "ఇంకా ఇక్కడే వున్నారా అక్కయ్యగారూ, ట్రెయినుకి టైం అవుతూంది" అంది.

"వస్తానండీ" అంటూ సెలవు పుచ్చుకుని అక్కయ్యగారు మాలతితో పాటు వెలుపలికి వెళ్లి పోయారు. కిటికీ దగ్గరకు వెళ్లి నుంచున్నాను నేను. మరో నిముషంలో కారు బయలుదేరింది. దృష్టిపథం నుండి వేగంగా దాటుక పోతున్న కారుని చూస్తూ కిటికీ చువ్వలను గట్టిగా పట్టుకుని "లేదు రాజ్యం అక్కయ్యా— లేదు. నీ మనసులోని అనుభూతిని చెరపివెయ్యదలచుకో లేదు ఈ రామకృష్ణ" అంటూ ఘోషిస్తూండి పోయాను నేను. ●